AIDS InfoNet www.aidsinfonet.org SAATHII

# శరీర ఆకృతిలో మార్పులు (లిపోడిస్ట్రోఫీ)

Fact Sheet Number 553

## లిపోడిస్ట్రోఫీ అంటే ఏమిటి ?

యాంటి రిట్రో వైరల్ మందులు వాడుతున్న వారిలో కలిగే శరీర ఆకృతిలోని మార్పులను లిపోడిస్ట్రోఫీ (సంక్షిప్తంగా "లిపో" అని పిలుస్తారు.) లిపో కొవ్వును సూచిస్తుంది. డిస్ట్రోఫీ అనగా అసాధారణ పెరుగుదల, కోల్పోవుటక, కొవ్వు పేరుకపోవుట మరియు జీవరసాయన మార్పుల వలన శరీర ఆకృతిలో మార్పులు వస్తాయి.

## కొవ్వు తగ్గిపోవుట

భుజాలలో, కాళ్ళలో, ముఖంలో (చెంపలు లోనికి పోతాయి) మరియు పిరుదులపై ఉన్న కొవ్వు తగ్గిపోతుంది. లిపో నందు ఇది అతి సాధారణ లక్షణం D4T, AZT మరియు అన్ని ప్రోటియేజ్ ఇన్హిబిటర్స్ ఈ దుష్ఫలితాన్ని కలుగజేస్తాయి.

## కొవ్వు పేరుకు పోవుట

పొట్టపైన మెడ వెనుక భాగాన (బఫెల్లో హంప్), స్తనాల పై (స్త్రీలకు మరియు పురుషులకు) లేదా ఇతర భాగాలలో కొవ్వు పేరుకొని పోతుంది. ఈ మార్పు ప్రత్యేకించి పోట్రియేజ్ ఇన్హిబిటర్స్ వాడినప్పుడు ప్రదర్శితమవుతుంది.

## జీవ రసాయన మార్పులు

రక్తములో కొవ్వు పదార్ధము లేదా లాక్టిక్ ఆమ్లము పెరుగుట లాంటి జీవ రసాయన మార్పులు ఏర్పడుతాయి. కొందరిలో ఇన్సూలిన్ రెసిస్టెన్స్ ఏర్పడుతుంది. రక్తములో కొవ్వు అనగా కొల్లెస్ట్రాల్ మరియు ట్రై గ్లిసరైడ్‌లు పెరుగుట, శరీర కణాలు గ్లూకోస్ ను ఉపయోగించుకొనుట వలన లాక్టిక్ ఆమ్లము ఉత్పత్తి అవుతుంది. కణాలలోని మైటోకాండ్రియా (ఫ్యాక్ట్ షీట్ – 556 చదవండి) లేదా కాలేయం దెబ్బ తినుట వలన లాక్టిక్ ఆమ్లము పరిమాణం పెరిగిపోతుంది. దీనితో ఆరోగ్య సమస్యలు ఏర్పడుతాయి.

సాధారణంగా జీవ కణాలకు చక్కర (గ్లూకోస్) సరఫరా చేయుటవలన శక్తి విడుదల జరుగుతుంది. ఇన్సూలిన్ రెసిస్టెన్స్ వలన రక్తంలో అధికంగా గ్లూకోజ్ నిలిచిపోయి జీవకణాలకు తక్కువ అందించబడుతుంది.

"లిపో" కు స్పష్టమైన నిర్వచనము ఇవ్వబడలేదు. కావున ఎ.ఆర్.వి. మందులు వాడుతున్న 5–75% మందిలో ఎంతో కొంత లిపో లక్షణాలను వైద్యులు రిపోర్టు చేస్తున్నారు. దాదాపు 50% మందిలో "లిపో" ఉంటుందని వైద్యులు అంచనావేస్తున్నారు.

మొదట్లో ఈ మార్పులను "క్రిక్స్ బెల్లీ" అనేవారు ఎందుకంటే ప్రోటియేజ్ ఇన్హిబిటర్స్ అయిన క్రిక్స్‌వాన్ (ఇండినావీర్) వాడిన వారిలో ఈ మార్పులు గుర్తించబడినవి. అయితే d4T తో బాటుగా ఇతర యాంటి రిట్రోవైరల్ మందులు వాడిన వారిలో లిపో గుర్తించబడింది.

## "లిపో" ప్రమాధరకమైనదా ?

లోపో ప్రాణాంతకమైనది కానప్పటికి ఒక తీవ్రమైన ఆరోగ్య సమస్యగా పరిగణించవచ్చు. రక్తములో అధికంగా కొవ్వు పేరుకపోవుట వలన గుండె జబ్బు వచ్చే ప్రమాదమున్నది. స్త్రీలలో స్థణాలు పెరిగి నొప్పిగా ఉంటాయి. లాక్టిక్ ఆసిడోసిస్ చాలా అరుదుగా ప్రాణాంతకము కావచ్చు. అధిక సమాచారం కొరకు ఫ్యాక్ట్ షీట్ 556 చూడండి)

వికృత రూపం మానసిక క్షోభను కలుగజేస్తుంది. చాలా మంది స్త్రీలలో మరియు కొంత మంది పురుషులలో ఇది విచారాన్ని కలిగించే విషయము. కొందరైతే దీని వలన మందులు మానివేస్తారు. వికృత రూపము వస్తుందనే దిగులుతో కొందరు ఎ.ఆర్.టి.ని ప్రారంభించరు.

"ఇన్సూలిన్ రెసిస్టెన్స్" మధుమేహానికి మరియు శరీర బరువు పెరుగుటకు దారితీస్తుంది. దీని వలన గుండె జబ్బులు వచ్చే ప్రమాదమున్నది.

మెడ వెనుక కొవ్వు పేరుకపోవుట (బఫెల్లో హంప్ ) వలన తల నొప్పి, శ్వాసించుకొనుటలో మరియు నిద్రించుటలో సమస్యలు ఏర్పడుతాయి.

లిపోతో భాదపడుతున్న వారు ఎ.ఆర్.టి మందులు మానివేయాలని ఏ పరిశోధకుడు సూచించలేదు.

## లిపో ఎందువల్ల ఏర్పడుతుంది. ?

లిపో ఎందువలన ఏర్పడుతుందో తెలియదు. అనేక లక్షణాలకు వేరు వేరు కారణాలు ఉండవచ్చు.

ఒక సిద్ధాంతము ఏమంటే ప్రోటియేజ్ ఇన్హిబిటర్స్ శరీరంలో కొవ్వును నియంత్రించే విధానంలో ఆటంకము కలుగజేస్తాయి. కొందరు వ్యక్తులలో ప్రోటియేజ్ ఇన్హిబిటర్స్ వాడకున్నప్పటికి లిపో ఏర్పడే అవకాశమున్నది.

జుడోవుడైన్ (AZT) మరియు స్టావుడైన (D4T)లు కూడా కొవ్వు కోల్పోవుటలో ప్రముఖ పాత్ర పోషిస్తున్నట్లు ఈ మధ్య నిర్వహించిన అధ్యయనాల వలన తెలుస్తుంది. ఎఫావిరెంజ్ కూడా లిపో ఏర్పడుటలో తన పాత్ర పోషిస్తుంది.

ఇంకొక సిద్ధాంతము ఏమనగా లిపో ఏర్పడుటకు " ఇన్సూలెన్ రెసిస్టెన్స్ పాత్ర కూడా ఉన్నది. ఇన్సూలిన్ రెసిస్టెన్స్" ఉన్న ప్రజలలో పొట్ట భాగము నందు బరువు పెరుగుతుంది.

చిన్నతనంలో ల్యుకేమియా, లేదా స్థణాల క్యాన్సర్ లాంటి తీవ్రమైన ఋగ్మతల నుండి స్వస్థత పొందిన వారిలో కలిగే " సిండ్రోమ్ ఎక్స్" లక్షణాలకు మరియు లిపో లక్షణాలకు పోలిక ఉన్నది. ఎ.ఆర్.టి. మందుల వాడకం వలన వ్యాధి నిరోధక శక్తి పెరిగి తద్వారా ఈ మార్పులు వస్తాయి.

**లిపోడిస్ట్రోఫీ అభివృద్ధి చెందుటకు ఈ క్రింది అంశాలు దోహదపడుతాయి.**

- 40 సంవత్సారాలు మించి ఉన్న వయస్సు
- 3 సంవత్సారాలుగా ఎయిడ్స్ దశలో ఉండుట
- సిడి 4 కణాల సంఖ్య 100 కన్నా తక్కువ
- తెల్లజాతి ప్రజలు

## లిపోడిస్ట్రోఫీని నయము చేయవచ్చునా ?

లిపో రావడానికి కారణము తెలియనందున దానికి చికిత్స చేయుట కూడా మనకు తెలియదు. శరీరంలో మార్పులు తీవ్ర పరినామాలకు దారి

తీయవచ్చును. లేదా కొన్ని సందర్భాలలో వాటంతట అవే సమసిపోవచ్చును.

ఎ.ఆర్.టి.మందులలో కొన్ని మార్పులు చేయుట ద్వారా లిపో లక్షణాలలో కొన్నింటిని నయము చేయవచ్చును. కాని శరీరం యదారూపానికి తిరిగి రావాడానికి చాలా కాలము పట్టుతుంది.

కొన్ని కొవ్వు నిలువలను శస్త్ర చికిత్స ద్వారా గాని, లిపో సక్షన్ ద్వారా గాని తొలగించవచ్చును.

గుంటలు పడ్డ చెంపలకు కాస్మొటిక్ శస్త్ర చికిత్స ఏకైక మార్గము. (ఇంప్లాంట్ లేదా ఇన్‌జెక్షన్స్) ఈ పద్ధతిలో కొన్ని ప్రమాదాలు ఉన్నవి. మరియు ఫలితాలు కూడా తాత్కాలికమైనవే.

ఎక్కువ వ్యాయామం కొంత ఉపయోగకారిగా ఉంటుందని ఈ మధ్య నిర్వహించిన అధ్యయనం వలన తెలుస్తుంది. ఆహారంలో కొన్ని మార్పులు చేయవలసి ఉంటుందని వైద్యులు సూచిస్తున్నారు. ఉదాహరణకి ఆహారంలో అధిక పీచు పదార్థాలు ఉన్నట్లైతే ఇన్సులిన్ రెసిస్టెన్స్ తగ్గి పొట్టపై కొవ్వు పేరుకు పోవుట తగ్గుతుంది. టెస్టోస్టిరాన్ వాడుటను కూడా ఆధ్యయనం చేసారు. హ్యుమాన్ గ్రోత్ హార్మోన్ వాడుక మంచి ఫలితాలను ఇస్తుందని ఈ మధ్య నిర్వహించిన అధ్యయనాల వలన తెలుస్తుంది.

హెచ్.ఐ.వి. వ్యాధికి మందులు వాడినట్లే అధిక కొలెస్ట్రాల్ మరియు అధిక గ్లుకోస్‌నకు కూడా మందులు వాడాలి. కొలెస్ట్రాల్ మరియు ట్రైగ్లిసరైడ్స్ తగ్గించుటకు మరియు ఇన్సులిన్ సున్నితత్వాన్ని పెంచుటకు వైద్యులు మందులను సూచిస్తున్నారు. హెచ్.ఐ.వి.తో జీవిస్తున్న వారిలో గుండె జబ్బులు రాకుండా జాగ్రత్త వహించాలి.

**ముగింపు సమాచారం**

ఎ.ఆర్.వి. మందులు వాడుతున్న వారిలో జీవ రసాయన చర్యలలో మార్పులు, శరీర ఆకృతిలో వచ్చే మార్పులనే లిపో అంటారు. లిపోకు స్పష్టమైన నిర్వచనం లేదు. ఎంత మందిలో ఈ లిపో ఉన్నదో తెలుసుకొనుట కూడా కష్టమే లిపో ఎందువలన వస్తుందో తెలియదు. కావున ఏ విధంగా నయము చేయవచ్చునో కూడా తెలియదు.

ఎ.ఆర్.టి.ని మానివేయుటగాని, మార్చుటగాని చేయకూడదు.

లిపో ఏర్పడుటకు గల ప్రత్యేకమైన కారణాలు మరియు చికిత్సా విధానం తెలిసే వరకు ఈ లక్షణాలున్న వారికి సాధారణ ప్రజలకు చేసిన చికిత్స పద్ధతిలోనే హెచ్.ఐ.వి.తో జీవిస్తున్న వారికి చికిత్స చేయాలి.

సవరించిన తేది – మార్చ్ 19, 2008